షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 223 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 25 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 223 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE June 25, 2024 PAGES : 8 PRICE : 3/-

## కేరళంగా మారనున్న కేరళ

ఏకగ్రీవంగా ఆమోదించిన అసెంబ్లీ
కేంద్రానికి తీర్మానం పంపిన తరవాత మార్పు

తిరువనంతపురం,జూన్24(షణ్ముఖవెలుగు): కేరళ రాష్ట్రం పేరు మారుతోంది. కేరళ పేరును కేరళంగా మార్చే సవరణ బిల్లుకు కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇక కేంద్రం ఆమోదించడమే ఆలస్యం.. కేరళ పేరు కేరళంగా మారుతుంది. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళం గా మార్చాలని చిన్నచిన్న సవరణలతో సోమవారం కేరళ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. గతంలో ఈ బిల్లును మిగతా 2లో..




## వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

గత పదేళ్ల అనుభవం.. సభ్యుల సహకారంతో ప్రజలకు సేవ
140కోట్ల ప్రజల ఆకాంక్షలు గుర్తెరిగి పనిచేస్తా
రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగిస్తా
విపక్షాలుకూడా ప్రజల పక్షాన బలంగా నిలబడాలి
పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,జూన్ 24 (షణ్ముఖవెలుగు): వికసిత్ భారత్ సంకల్పం, కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. తమ పదేళ్ల పాలనానుభవం, కొత్త సభ్యుల ఆకాంక్షలు, దేశ ప్రజల ఆశల మేరకు ముందుకు సాగుతామని అన్నారు. మరింత కఠన శ్రమతో దేశానికి సేవచేస్తానని మోడీ ప్రకటించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభం అయిన సందర్భం గా మోడీ మీడియాతో మాట్లాడారు. లోక్ సభ సభ్యులకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. ఇది చాలా పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. 140 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరస్తామని, సామాన్య ప్రజల కలలు సాకారం చేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మూడోసారి సేవచేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారని, సభ్యులందరినీ కలుపుకొని వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని మోడీ వివరించారు. ప్రజలు మా విధానాలను విశ్వసించారని, సరికొత్త విశ్వాసంతో కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నామని, రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నామని, రేపటితో అత్యయిక పరిస్థితి 50 ఏళ్ల పూర్తివుతుందని, అత్యయిక పరిస్థితి ఒక మచ్చ అని, 50 ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదని మోడీ తెలిపారు. మిగతా 2లో..

## లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

కార్యక్రమాలు ప్రారంభించిన ప్రొటెమ్ స్పీకర్ భర్తృహరి
కొత్త పార్లమెంట్ భవనంలో సభ్యుల ప్రమాణం
తొలుత ప్రమాణం చేసిన ప్రధాని మోదీ
రాజ్‌నాథ్, అమిత్ షా, గడ్కరీ, శివరాజ్ ప్రమాణాలు
తెలుగులో ప్రమాణం చేసిన తెలుగు ఎంపిలు
రాహుల్ వయనాడ్ రాజీనామాకు స్పీకర్ ఆమోదం
ప్రోటెం స్పీకర్ ఎంపికలో నిబంధనలు బేఖాతర్
పార్లమెంట్ ముందు ఇండియాకూటమి సభ్యుల నిరసన
లోక్‌సభ నేటికి వాయిదా
స్పీకర్ పదవికి రాజీనామా చేసిన ఓం బిర్లా

న్యూఢిల్లీ,జూన్ 24 (షణ్ముఖవెలుగు): 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్.. కార్యక్రమాలను ప్రారంభించారు. సభ్యులు రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని సూచించారు. ఎన్నికలన సభ్యుల జాబితాను లోక్‌సభ సెక్రటరీ సభ ముందుంచారు. అలాగే రాహుల్ గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అనంతరం సభ్యుల ప్రమాణ స్వీకార మిగతా 2లో..

## రాజ్యాంగ రక్షణకు కట్టుబడి ఉన్నాం

మోడీ దాడిని ఇక అనుమతించబోం
ప్రభుత్వాన్ని రక్షించుకునే పనిలో ప్రధాని
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,జూన్24(షణ్ముఖవెలుగు): ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి 15 రోజుల్లోనే పరీక్షల్లో అవకతవకలు, ఉగ్రదాడులు వంటివి చోటుచేసుకున్నాయని.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాత్రం తన ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో నిమగ్నమయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. కేంద్ర సర్కారు రాజ్యాంగంపై దాడి చేస్తోందని ఆరోపిస్తూ.. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అంతకుముందు పార్లమెంటు ప్రాంగణంలోనూ రాహుల్ ఇదే విధమైన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంపై దాడి ఆమోదయోగ్యం కాదు. రాజ్యాంగాన్ని మిగతా 2లో..



## హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు

# పునరుద్ధరణ

మెగా డీఎస్సీ ద్వారా
16,347 పోస్టుల భర్తీ

డిసెంబర్ 10లోపు పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళిక
ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు..కొత్తగా టైటిల్ డీడ్‌లు
జూలై నుంచి పెంచిన పెన్షన్ అమలు
గంజాయి నిర్మూలనకు హోంమంత్రితో కమిటీ
ఎపి కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు
వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

అమరావతి,జూన్24(షణ్ముఖవెలుగు): దాదాపు మూడున్నర గంటల పాటు కొనసాగిన ఎపి కేబినేట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హెల్త్ వర్సిటీకి తిరిగి ఎన్టీర్ పేరును పునరుద్దరించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే సిఎంగా చంద్రబాబు సంతకం పెట్టిన పలు అంశాలకు కూడా కేబినేట్ ఆమోదించింది. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సీఎం చేసిన ఐదు సంతకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించాలని నిర్ణయించింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, ఏప్రిల్ నుంచి పింఛను రూ.4వేలకు పెంపు, మిగతా 2లో..

## బాధ్యతలు స్వీకరించిన లోకేశ్

వేదపండితుల పూజల మధ్య కార్యాలయ ప్రవేశం
అభినందించిన మంత్రులు, తల్లి భువనేశ్వరి

అమరావతి,జూన్24(షణ్ముఖవెలుగు): మంత్రిగా నారా లోకేశ్ ఐటీ, విద్యా, ఆర్టీజీ శాఖల బాధ్యతలు చేపట్టారు. సచివాలయం నాలుగో బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. పలు దస్త్రాలను ఆయన పరిశీలించారు. మెగా డీఎస్సీ సంబంధిత దస్త్రంపైనే లోకేశ్ తొలి సంతకం చేశారు. మిగతా 2లో..



## వాలంటీర్ల వ్యవస్థపై లోతుగా అధ్యయనం

పెన్షన్ల పంపిణీకి వారిని దూరం పెట్టిన ప్రభుత్వం

అమరావతి,జూన్24(షణ్ముఖవెలుగు): ఏపీలో వాలంటీర్లను ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు.. వాలంటీర్ వ్యవస్థ కొనసాగించే అవకాశాలు ఉన్నా.. వారికి విధి విధానాలు ఏంట

మిగతా 2లో..

## పార్లమెంట్‌కు సైకిల్‌పై చేరుకున్న అప్పలనాయుడు

విజయనగరం నుంచి తొలిసారిగా ఎంపిగా ఎన్నిక



న్యూఢిల్లీ,జూన్ 24 (షణ్ముఖవెలుగు): పార్లమెంట్ సమావేశాల తొలి రోజు ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు పార్లమెంట్‌కు సైకిల్‌పై చేరుకున్నారు.

మిగతా 2లో..

## ఐదేళ్లలో వ్యవస్థలు సర్వనాశనం

కార్పోరేషన్ పెట్టి దొత్తులకు పందేరం
టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ కుమార్

అమరావతి,జూన్24(షణ్ముఖవెలుగు): గడిచిన ఐదేళ్లలో వ్యవస్థలను, కార్పొరేషన్లను సర్వనాశనం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. వైసీపీ తొత్తులకు ఉద్యోగాల కోసం ఏకంగా కార్పొరేషన్ పెట్టి దోచిపెట్టారని మండిపడ్డారు. కంటెంట్ కార్పొరేషన్ గా ఉన్నదాన్ని ఏపీ డిజిటల్ కార్పొరేషన్ పేరు మార్చి దోచుకున్నారని ధ్వజమెత్తారు. ఒక చిన్న కార్పొరేషన్ లో 129 మంది ఉద్యోగులను తీసుకొని లక్షల్లో జీతాలు

మిగతా 2లో..

## జగన్ రాచరికపు పోకడలు



సిఎంగా అసాధారణ భద్రత
ప్యాలెస్‌ల వద్ద భారీగా సెక్యూరిటీ
ప్రజల సొమ్ముతో భారీగీ రక్షణ వ్యవస్థ
ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న అక్రమాలు

అమరావతి,జూన్24(షణ్ముఖవెలుగు): వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్.. గతంలో అధికారంలో ఉండగా ఆయన తన భద్రత కోసం తీసుకున్న చర్యలపై ప్రస్తుతం సర్వత్ర ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఓ ముఖ్యమంత్రిగా ఆయన అసాధారణ రీతిలో తన భద్రత కోసం చర్యలు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రముఖులను మించిన సెక్యూరిటీని సీఎంగా వైయస్ జగన్ తన కోసం ఏర్పాటు చేసుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వైయస్ జగన్‌కు కళ్లు చెదిరే ప్యాలెస్‌లున్నాయి. వాటి వద్ద వందలాది మందితో భద్రతా వలయంగా మిగతా 2లో..

## డిప్యూటి సిఎం పవన్‌తో నిర్మాతల భేటీ

సిఎంతో అపాయింట్‌మెంటిప్పించాలని వినతి
చిత్రసీమ సమస్యలపై తదుపరి చర్చిస్తామన్న అల్లు అరవింద్



అమరావతి,జూన్24(షణ్ముఖవెలుగు): ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన తెలుగు సినీ నిర్మాతలు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను సినీ పరిశ్రమ తరఫున అభినందించడానికి అపాయింట్మెంట్ కోరారు. తమ విజ్ఞాపనకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు సానుకూలంగా స్పందించినట్టు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తెలియచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చించలేదనీ, త్వరలోనే మరో సారి కలిసి చిత్ర పరిశ్రమ మిగతా 2లో..

## ఐదేళ్లలో వ్యవస్థలు సర్వనాశనం

మొదటిపేజీ తరువాయి..

చెల్లించారని ఆరోపించారు. సగంమంది ఆఫీసుకు రాకుండా జీతాలు చెల్లించారని చెప్పారు. చైర్మన్, వైస్ చైర్మన్ల ఇళ్లలో ట్యూషన్ చెబుతున్న టీచర్లకు కార్పొరేషన్ నుంచి జీతాలు చెల్లించారన్నారు. ప్రకటనల పేరుతో సాక్షి పేపర్‌కు, ఐ ప్యాక్‌కు కోట్లు కట్టబెట్టారని సంచలన ఆరోపణలు చేశారు. ఐడ్రీమ్ యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడికి డిజిటల్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి కొన్ని వేల కోట్లు దోచిపెట్టారని ఆరోపణలు చేశారు. దోపిడీపై ప్రశ్నించిన తనకు నోటీసులు ఇచ్చిన చిన్న వాసుదేవరెడ్డి నేడు ఎక్కడికి పారిపోయారని విమర్శలు గుప్పించారు. ఈ అక్రమ దోపిడీపై చంద్రబాబు ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విజయ్ కుమార్ కోరారు.

## వాలంటీర్ల వ్యవస్థపై లోతుగా అధ్యయనం

మొదటిపేజీ తరువాయి..

అంశంపై ఇంకా క్లారిటీ రాలేదు. సోమవారం జరిగిన తొలి కేబినెట్ భేటీలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి వాలంటీర్లను దూరం ఉంచాలని నిర్ణయించారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ల పంపిణీ చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. ఒకటవ తేదీన సచివాలయ ఉద్యోగులతో పెన్షన్లు డోర్ డెలివరీ చేయనుంది ప్రభుత్వం.
వాలంటీర్లను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని కేబినెట్ మీటింగ్ అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఇక ఏపీ కేబినెట్ భేటీలో పింఛన్ల పెంపునకు ఆమోదం తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పేరిట అందించే సామాజిక పింఛన్ల మొత్తాన్ని నెలకు రూ.3000 నుంచి రూ.4000 పెంచే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పెంచిన పింఛన్ మొత్తాన్ని సచివాలయ సిబ్బంది.. లబ్దిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి అందజేయనున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు ఏప్రిల్ నెల నుంచి పెంచిన పింఛన్ కూడా ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూడు నెలలు.. నెలకు వెయ్యి చొప్పున 3 వేలు బకాయిలతో కలిపి మొత్తం రూ.7000లను అందజేయనున్నారు.



## బాధ్యతలు స్వీకరించిన లోకేశ్

మొదటిపేజీ తరువాయి..

16,347 పోస్టుల భర్తీకి విధివిధానాలను క్యాబినెట్ ముందు పెట్టే ఫైల్‌పై ఆయన సంతకం పెట్టారు. అంతకు ముందు సచివాలయానికి చేరుకున్న మంత్రికి పండితులు వేదమంత్రోచ్ఛరణలతో స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం లోకేశ్‌కు సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, తెదేపా నేతలు అభినందనలు తెలిపారు. మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, సవిత, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు చెప్పారు.బాధ్యతలు స్వీకరించిన నారా లోకేశ్‌కు ఆయన తల్లి నారా భువనేశ్వరి అభినందనలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అప్పగించిన బాధ్యతలను లోకేశ్ సమర్థంగా నిర్వర్తిస్తారనే నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యను మెరుగుపరిచి, ఐటీ సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని, ప్రజాసేవ చేస్తూనే రాష్ట్రాన్ని సుభిక్షమార్గంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఏపీలో మహిళలు గతంలో న్యాయం కోసం ఎదురుచూడాల్సి వచ్చేదని.. చంద్రబాబు నాయకత్వంలో ఆ పరిస్థితి మారిపోయిందంటూ మరో పోస్టు చేశారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు ఇక తగ్గినట్లేనన్నారు. చీరాల ఘటనలో త్వరితగతిన చర్యలు తీసుకున్న హోంమంత్రి అనిత, పోలీసు సిబ్బందికి 'ఎక్స్' వేదికగానే అభినందనలు తెలిపారు. మహిళల భద్రత పట్ల ప్రభుత్వ నిబద్ధత భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసిస్తున్నట్లు భువనేశ్వరి పేర్కొన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన లోకేష్ కు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేసిన బ్రాహ్మణి, 'అంతా పల్లెల్లో నుండి అమెరికా వెళితే, అక్కడ చదివి పల్లె గడపల వద్దకు వచ్చి, సిమెంట్ రోడ్లతో, ఎల్ఈడీ వెలుగులతో వాటి రూపురేఖలు మార్చేశారని, పనిలో పడి విమర్శలను పట్టించుకోకుండా అవార్డుల పంట పండించారని కొనియాడారు. నీ వ్యక్తిత్వహననం చేసిన వారు అవాక్కయ్యేలా వాళ్లకు నువ్వేంటో తెలియజేశావని లోకేష్ ను పొగడ్తలతో ముంచెత్తారు. సవాళ్లతో కూడిన శాఖలను సాహసంతో తీసుకొన్నావు, నీ సమర్థతతో నేటితరం, భావితరం భాగ్యరేఖలు నువ్వు మార్చగలవనే నమ్మకం నాకుంది. కుటుంబపరంగా ఎల్లవేళలా మీకు మా సహకారం ఉంటుందని, కంగ్రాట్స్ డియర్ అంటూ బ్రాహ్మణి చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## డిప్యూటి సిఎం పవన్‌తో నిర్మాతల భేటీ

మొదటిపేజీ తరువాయి..

సమస్యలు, రాష్ట్రంలో సినీ రంగ విస్తరణకు ఉన్న అవకాశాలపై చర్చిస్తామని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో తెలుగు సినీ నిర్మాతలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్, నిర్మాతలు సి.అశ్వనీదత్, ఎ.ఎం.రత్నం, డి.సురేష్ బాబు, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), దిల్ రాజు, భోగవల్లి ప్రసాద్, డి.వి.వి.దానయ్య, సుప్రియ, ఎన్.వి.ప్రసాద్, బన్నీ వాసు, నవీన్ ఎర్నేని, నాగవంశీ, టి.జి.విశ్వప్రసాద్, వంశీ కృష్ణ, వై.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఆయన కార్యాలయంలో కలసి హోంమంత్రి అనిత అభినందించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విజయవాడ పోలీస్ సిటీ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ , డీసీపీ ఆదిరాజ్ రాణాలు కూడా కలిసి అభినందించారు.

## జగన్ రాచరికపు పోకడలు

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటు చేసుకున్నారు. అలాగే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ పేరుతో దేశంలో మారే ఇతర ముఖ్యమంత్రికి లేని స్థాయిలో వ్యక్తిగత భద్రతా సిబ్బందిని సైతం ఆయన నియమించుకున్నారు. దేశం, రాష్ట్రంలో ఉన్నప్పుడే కాదు.. విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు సైతం తనకు భద్రత కల్పించేలా సీఎం జగన్ అసాధారణ రీతిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. ప్యాలస్‌ల వద్ద 986 మందితో నిరంతర భద్రత ఏర్పాటు చేసుకున్నారు. ఆ క్రమంలో తాడేపల్లి ప్యాలస్ వద్ద స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ నుంచి 379 మంది, ఇతర విభాగాల నుంచి 439 మందితోపాటు అలైడ్ విధుల కోసం మరో 116 మందితో కలిపి మొత్తంగా 934 మందితో సీఎంగా వైయస్ జగన్.. తన భద్రత కోసం సిబ్బందిని కేటాయించుకున్నారు. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్ ప్యాలస్ వద్ద 9 మంది, ఇడుపులపాయలోని ప్యాలస్ వద్ద 33 మంది, పులివెందుల్లోని తన నివాసం వద్ద 10 మందితో పోలీసు భద్రతను వైయస్ జగన్ ఏర్పాటు చేసుకున్నారు. ఇక ముఖ్యమంత్రి నివాసం, క్యాంప్ కార్యాలయమున్న తాడేపల్లి ప్యాలస్ పరిసరాల్లో కనీవిని ఎరుగని రీతిలో.. అంటే 48 చెక్ పోస్టులు, అవుట్ పోస్టులు, పోలీస్ పికెట్లు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇక 439 మందితో ప్యాలస్ నలుమూలల అడుగుకో పోలీస్ పోస్ట్, చెక్ పోస్ట్, బూమ్ బారియర్లతో నాటి సీఎం వైయస్ జగన్ తన భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఏకంగా 15 కంపెనీలు, 2 బెటాలియన్లకు సరితూగే సిబ్బందితో భద్రత ఏర్పాటు చేసుకున్నారు. క్టోపస్ కమాండోస్‌తో తనకు ప్యాలస్‌కు సీఎం వైయస్ జగన్ భద్రత కల్పించుకున్నారు. బూమ్ బారియర్స్, టైర్ కిల్లర్స్, బొల్లార్డ్స్, రెట్రాక్టబుల్ గేట్స్ సైతం ప్రత్యేకంగా ఏర్పాటు చేయించుకున్నారు. సీఎంగా వైయస్ జగన్.. తన భద్రత కోసం 24 గంటలూ అందుబాటులో ఉండేలా తాడేపల్లి ప్యాలెస్ సమీపంలోని నివాసాలపై డ్రోన్లతో పర్యవేక్షణ చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే నివాస ప్రాంతాల్లో డ్రోన్లు ఎగరవేయకూడదు అనే నిబంధనలు సైతం ఈ సందర్భంగా తుంగలోకి తొక్కారు. 30 అడుగుల ఎత్తున ఐరన్ వాల్ ఏర్పాటు చేసుకున్న తాడేపల్లి ప్యాలస్‌కు ఇద్దరు డిఎస్పీలు, ఒక అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులతో నిరంతరం భద్రతా పర్యవేక్షణ నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. తనకి, తన కుటుంబ సభ్యులకు ప్రాక్సిమిటీ సెక్యూరిటీ కోసం ప్రత్యేకంగా 379 మందితో ప్రత్యేక బృందాన్ని సీఎం వైయస్ జగన్ ఏర్పాటు చేసుకున్నారు. ఇక ఎన్నికల్లో అధికారాన్ని కూటమికి కట్టబెట్టారు. దీంతో వైయస్ జగన్ మాజీ ముఖ్యమంత్రి అయినా తర్వాత కూడా.. ఆయన కాన్వాయ్‌లో కానీ, వ్యక్తిగత భద్రతా సిబ్బందిలో కానీ ఈ కూటమి ప్రభుత్వం మార్పు చేయక పోవడం గమనార్హం.

## వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

మొదటిపేజీ తరువాయి..

18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులంతా ఇప్పటికే పార్లమెంట్ భవనానికి చేరుకున్నారు. ఇక వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న నరేంద్ర మోదీ కూడా పార్లమెంట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మీడియాతో మాట్లాడారు.
దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. 'ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. మా విధానాలకు, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన జరోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తాం' అని మోదీ తెలిపారు. ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు 50 ఏళ్లు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను జైళ్లలో వేసినట్లు చెప్పారు. 50 ఏళ్లకిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 18వ లోక్‌సభలో విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. ఉదయం పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్వాగతం పలికారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత తొలిసారిగా లోక్‌సభ ఎంపీల ప్రమాణస్వీకారం మన కొత్త పార్లమెంట్ భవనంలో జరగనుంది. ఈ శుభ సమయాన కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతాభినందనలు తెలియజేస్తున్నా. ప్రజలు మా విధానాలను విశ్వసించారు. దేశానికి మూడోసారి సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారు.
సరికొత్త విశ్వాసంతో నేడు కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నాం. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటాం. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నాం. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలకు చురకలంటించారు. ఈ దేశానికి మంచి, బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకుంటాయని ఆశిస్తున్నా. డ్రామాలు, ఆటంకాలను ప్రజలు కోరుకోవట్లేదు. నినాదాలు ఆశించట్లేదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విపక్షాలు కూడా సహకరించాలని ప్రధాని హితవు పలికారు.

## లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు భర్తృహరితో రాష్ట్రపతిభవన్‌లో ప్రొటెం స్పీకర్‌గా రాష్ట్రపతి ముర్ము ప్రమాణం చేయించారు. లోక్‌సభాపక్ష నేతగా ప్రధాని మోదీ తొలుత ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన పోడియం వద్దకు రాగానే ఎన్డీయే కూటమి సభ్యులంతా మోదీ, మోదీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం నామినేటెడ్ ప్యానల్ స్పీకర్లు ప్రమాణం చేశారు. అయితే విపక్ష ఎంపిలు కొందరు ఇందుకు ముందుకు రాలేదు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులతో ప్రొటెం స్పీకర్ లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేయించారు. మంత్రుల్లో తొలుత రాజ్‌నాథ్ సింగ్ తరవాత అమిత్ షా, గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు వరుసగా ప్రమాణం చేశారు. తొలిరోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. మిగిలిన వారితో మంగళవారం ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం



ప్రారంభమవుతుంది. 26న స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. 27న రాజ్యసభ కూడా ప్రారంభం కానుంది. అదే రోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించనున్నారు. విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటు సముదాయంలోని పాత భవనం వద్ద కలుసుకుని, అక్కడి నుంచి నూతన భవనం వరకు ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకు మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరు ప్రతులను చేతపట్టుకుని కొంతసేపు నిరసన చేపట్టారు. అనంతరం వీరంతా ఒకేసారి లోక్‌సభకు వెళ్లారు. సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ రాహుల్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరం వయనాడ్‌ను వదులకుని రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగాలని ఆయన నిర్ణయించుకున్నారు. పార్లమెంట్ ఆవరణలో ఇండియా కూటమి ఎంపీలు నిరసకు దిగారు . పార్లమెంట్ పాతభవనం నుంచి కొత్త భవనం వరకు ర్యాలీ తీశారు. ప్రొటెం స్పీకర్ ఎంపిక విషయంలో రూల్స్ పాటించలేదంటూ అభ్యంతరం తెలిపారు. రాజ్యాంగం కాపీలను చేతుల పట్టుకుని గాంధీ విగ్రహం దగ్గర కాసేపు నిరసన చేపట్టారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కూడా పాల్గొన్నారు. మోదీ రాజ్యాంగానికి విలువ ఇవ్వడం లేదంటూ నినాదాలు చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా మోదీ పాలన సాగిస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. అనంతరం రాహుల్ సహా కూటమి సభ్యులు లోక్ సభలోకి వెళ్లారు. మోదీ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించారని..అందుకే ఇవాళ అన్ని పార్టీల నేతలు ఏకమై నిరసనలు తెలుపుతున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ రాజ్యాంగం ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఇంకెంత కాలం మోదీ పదే పదే ఎమర్జెన్సీ గురించి మాట్లాడి పబ్బం గడుపుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికే వంద సార్లు ఎమర్జెన్సీ గురించి మాట్లాడారని అన్నారు. లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. 18వ లోక్ సభకు కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణం చేస్తుండగానే ఇండియా బ్లాక్ నాయకులు నిరసనకు దిగారు. బిజెపి నేతృత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగం ప్రతులను చేతబూని మరి నిరసన చేపట్టారు. నిరసనకు దిగిన నాయకులలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ నాయకురాలు సోనియా గాంధీ, సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ తదితరులున్నారు. ఇదిలావుండగా, ప్రధాని నరేంద్ర మోదీ18వ లోక్ సభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ కొత్తగా ఎన్నికైన ఎంపీలతో ప్రమాణస్వీకారం చేయించారు. దీనికి ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బిజెపి ఎంపీ భర్తృహరి మహతాబ్ తో ప్రొటెం స్పీకర్ గా ప్రమాణస్వీకారం చేయించారు. కాగా ఎనిమిది సార్లు కాంగ్రెస్ ఎంపీగా ఎన్నికైన కె. సురేశ్ ను కాదని మెహతాబ్ ను ప్రొటెం స్పీకర్ గా ఎంచుకోవడంపై కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఇకపోతే జూన్ 26న లోక్ సభ కొత్త స్పీకర్ ను ఎన్నుకోవడం జరుగుతుంది. అప్పటి వరకు ప్రొటమ్ స్పీకరే కార్యకలాపాలను కొనసాగించనున్నారు.18వ లోక్ సభలో ఇండియా బ్లాక్ కు 234 సీట్లు, ఎన్ డిఏ కూటమికి 293 సీట్లు ఉన్నాయి. ఇకపోతే గత సభలో స్పీకర్‌గా ఉన్న ఓంబిర్లా రాజీనామా చేశారు. కొందరు మంత్రులు తమ మాతృభాషలో ఎంపిలుగా ప్రమాణం చేశారు. కర్నాకట మాజీ సిఎం, కేంద్రమంత్రి హెచ్‌డి కుమారస్వామి కన్నడంలో ప్రమాణం చేశారు. తరవాత మరో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒరియాలో ప్రమాణం చేశారు. ప్రహ్లాద్ జోషి సంస్కృతంలో ప్రమాణం చేశారు. ఇక కేంద్రమంత్రి, శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. కేంద్రమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన ఇవాళ పార్లమెంట్‌లో ఎంపీగా ప్రమాణం చేశారు. శ్రీకాకుళం నుంచి మూడోసారి ఎంపీగా విజయం సాధించిన రామ్మోహన్ ఇప్పుడు తొలిసారి కేంద్రమంత్రి అయ్యారు. గతంలో రామ్మోహన్ నాయుడు తండ్రి ఎర్రన్నాయుడు కూడా కేంద్రమంత్రిగా దేశానికి సేవలు అందించారు. ఉత్తరాంధ్రకు చెందిన మరో ఎంపీ సైకిల్‌పై పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు. విజయనగరం నుంచి విజయం సాధించిన కిలిశెట్టి అప్పలనాయుడు తనకు సీటు ఇచ్చి పార్లమెంట్‌లో కూర్చోబెట్టిన సైకిల్‌పైనే లోక్‌సభ సమావేశాలకు హజరయ్యారు. ముందుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా ప్రమాణం చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణం చేశారు. ప్రధాని మోదీతో ప్రమాణస్వీకారాలు ప్రారంభమ య్యాయి. ఆ తర్వాత కేంద్ర మంత్రుల ప్రమాణాలు కొనసాగాయి. రెండ్రోజుల పాటు ఎంపీలు సభలో ప్రమాణం చేయబోతున్నారు. తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేయడం విశేషం.తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి (భాజపా), కింజరాపు రామ్మోహన్ నాయుడు (తెదేపా), పెమ్మసాని చంద్రశేఖర్ (తెదేపా), బండి సంజయ్ (భాజపా), భూపతిరాజు శ్రీనివాసవర్మ (భాజపా) తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు. తొలుత ఏపీ ఎంపీలకు అవకాశం రాగా.. అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయలు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లలో ప్రమాణం చేశారు. ఇక, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెదేపా ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు.

## రాజ్యాంగ రక్షణకు కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి..

ఏ శక్తి తాకలేదు. మేం దానిని కాపాడతాం. ఈ విషయంలో మా సందేశం ప్రజల వద్దకూ చేరుతోంది అని మీడియాతో రాహుల్ పేర్కొన్నారు. అనంతరం 'ఎక్స్' వేదికగా ఎన్డీయే సర్కారుపై విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే రైలు ప్రమాదాలు, కశ్మీర్‌లో ఉగ్రదాడులు, నీట్, యూజీసీ నెట్ పరీక్షల వివాదాలు, పాలు, గ్యాస్, టోల్ ధరల పెంపు, కార్చిచ్చులు, నీటి సంక్షోభం, వడదెబ్బ మరణాల వంటివి చోటుచేసుకున్నాయని ట్వీట్ చేశారు. ఇంత జరుగుతున్నా.. ప్రధాన మంత్రి మాత్రం తన ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో బిజీగా ఉన్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. బలమైన ప్రతిపక్షం కేంద్ర సర్కారుపై ఒత్తిడిని కొనసాగిస్తుందని చెప్పారు. ప్రజల తరఫున గొంతుకను వినిపించడంతోపాటు జవాబుదారీతనం లేకుండా ప్రధాని తప్పించుకోవడాన్ని అడ్డుకుంటుందని తెలిపారు. అంతకుముందు.. 18వ లోక్‌సభ తొలి సమావేశాల ప్రారంభం వేళ 'ఇండియా' కూటమి నేతలు రాజ్యాంగ ప్రతిని చేతపట్టి లోక్‌సభ ఛాంబర్‌వైపు ప్రదర్శనగా వెళ్లారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని, దీనిని ఇండియా కూటమి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడారు. ఈవిధమైన దాడి తమకెవరికీ అంగీకారం కాదని పేర్కొన్నారు. ప్రతిపక్షాల సందేశం ప్రజలకు చేరుతోందా? అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ తమ సందేశం ప్రజలకు చేరుతోందన్నారు. ఏ శక్తీ రాజ్యాంగాన్ని తాకలేదని, దాన్ని తాము రక్షిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా 18వ లోక్‌సభ మొదటి సమావేశాలు ప్రారంభం సందర్భంగా ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన తెలిపారు. రాజ్యాంగ ప్రతిని చేతపట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలని నినాదాలు చేశారు. తరువాత ఎక్స్ పోస్ట్‌లో రాహుల్ నరేంద్రమోదీపై విమర్శలు గుప్పిస్తూ తన ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో మోదీ నిమగ్నమయ్యారన్నారు. బలమైన విపక్షం ఇండియా కూటమి ప్రజల గొంతు బలంగా వినిపిస్తుందని, ప్రధాని మోదీ జవాబుదారీ కాకుండా తప్పించుకోకుండా చూస్తామన్నారు.

## కేరళంగా మారనున్న కేరళ

మొదటిపేజీ తరువాయి..

కేంద్రానికి పంపగా దిద్దుబాట్లను ఎత్తి చూపుతూ తిరిగి పంపించింది. అయితే కేరళ అసెంబ్లీ కొత్త తీర్మానాన్ని ఆమోదించింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ లో రాష్ట్రాన్ని అధికారికంగా కేరళం గా మార్చడానికి 2023 ఆగస్టు 9న కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మాణం చేసింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని తీర్మానంలో కేంద్రాన్ని కోరింది. అదేవిధంగా ఎనిమిదో షెడ్యూల్‌లోని అన్ని భాషల్లో పేరును 'కేరళం'గా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేశారు. అయితే వివరణాత్మక ధృవీకరణ తర్వాత అటువంటి సవరణ రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో మాత్రమే అవసరమని కనుగొనబడింది. అందుకే కొత్త తీర్మానం తీసుకువస్తున్నట్లు సీఎం వివరించారు. మలయాళంలో 'కేరళం' అనే పేరు సాధారణంగా వాడుకలో ఉందని సీఎం పినరయి తన తీర్మానంలో సూచించారు. అయితే అధికారిక రికార్డుల్లో రాష్ట్రాన్ని 'కేరళ' అని పిలుస్తున్నారు. ఈ క్రమంలోనే తీర్మానం చేశారు.

## పార్లమెంట్‌కు సైకిల్‌పై చేరుకున్న అప్పలనాయుడు

మొదటిపేజీ తరువాయి..


లోక్‌సభలో తొలిసారి అప్పలనాయుడు అడుగుపెట్టారు. ఢిల్లీలో తన అతిథి గృహం నుంచి సైకిల్‌పై పార్లమెంట్‌కు చేరుకున్నారు. సైకిల్ గుర్తుపై ఎంపీగా గెలిచిన విజయనగరం ఎంపీ మొదటి రోజు పార్లమెంట్‌లో అడుగు పెడుతున్న వేళ ఇలా సైకిల్‌పై చేరుకున్నారు. కలిశెట్టి అప్పలనాయుడు 15 లక్షల 68 వేల ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయినా ఓ సాధారణ వ్యక్తిలా ఇలా సైకిల్‌పై లోక్‌సభకు చేరుకున్నారు. విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు భారీ మెజార్టీతో విజయం సాధించారు. సమీప వైసీపీ అభ్యర్థిపై 2 లక్షల 29 వేల ఓట్ల తేడాతో గెలుపొందారు.




## హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి..

అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ లేకుండా డీఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించారు. డీఎస్సీ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు క్యాబినెట్ ముందుంచారు. జులై ఒకటి నుంచి ప్రక్రియను ప్రారంభించి డిసెంబర్ 10లోపు 16,347 పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళికను రూపొందించారు. పింఛన్ల పెంపు అంశంపైనా మంత్రివర్గంలో కీలకంగా చర్చించారు. దీని కింద ఇచ్చే మొత్తం రూ.3వేల నుంచి రూ.4లకు పెంచే నిర్ణయానికి ఆమోదం తెలిపారు. జులై 1 నుంచి పెంచిన పింఛన్లను ఇంటి వద్దే అందజేయాలని నిర్ణయించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడునెలలకు కలిపి వచ్చే నెలలో ఒక్కొక్కరికి రూ.7వేల పింఛను అందనుంది. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది లబ్దిదారులకు ఈ మొత్తాలను పంపిణీ చేయనున్నారు. గంజాయి నివారణకు హోంమంత్రి అనిత సారథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. హోం, రెవెన్యూ, హెల్త్, గిరిజన శాఖ మంత్రులతో ఉప సంఘం ఏర్పాటు చేయనున్నారు. గంజాయి నియంత్రణపై మంత్రుల కమిటీలో సభ్యుడిగా మంత్రి నారా లోకేశ్ ఉండనున్నారు. 6 శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేయాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. పోలవరం, అమరావతి, విద్యుత్, పర్యావరణం, మద్యం, ఆర్థిక అంశాలతో పాటు శాంతిభద్రతల అంశంపైనా



శ్వేతపత్రాలు విడుదల చేయాలని నిర్ణయించారు. క్యాబినెట్ భేటీ అనంతరం రాజకీయ అంశాలపై మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసారు. ఇకపోతే కేబినేట్ భేటీ వివరాలను మంత్రి పార్థసారథి వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను దగా చేసిందని మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ పేరిట అన్ని స్కూళ్లలో 16,347 టీచర్ పోస్టుల భర్తీకి క్యాబినెట్ ఆమోదించిందని వెల్లడించారు. క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. ఎన్నికల ముందు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు తీరని నష్టం చేసింది. టెట్ పరీక్షను ప్రతి ఆర్నెళ్లకోసారి నిర్వహించాల్సి ఉండగా.. అలా చేయకపోవడం వల్ల వేలాది మంది నిరుద్యోగులు నష్టపోయారు.
టెట్‌లో తమ మార్కులు ఇంప్రూవ్ చేసుకొనే అవకాశం కోల్పోయారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సీఎం ఆదేశించారని వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం చూస్తే చాలు.. గత ప్రభుత్వ పాలన ఏంటో తెలుస్తుంది. కేంద్రం చెప్పిన దానికి రాష్ట్రం అమలు చేసిన దానికీ అసలు పొంతన లేదు. భాజపా పాలిత రాష్ట్రం ఏ ఒక్కటీ ఈ చట్టాన్ని అమలు చేయలేదు. ఈ చట్టం వల్ల సన్న, చిన్నకారు రైతులు సమస్యలు ఎదుర్కొన్నారు. వివాదాలు వస్తే అప్పిలేట్ అథారిటీ ఎవరో చెప్పలేదు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంలో నేరుగా హైకోర్టుకే జ్యూరిస్‌డిక్షన్ ఇచ్చారు. పేద రైతు ఎవరైనా ఖర్చులు భరించి హైకోర్టుకు వెళ్లగలరా? ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. రైతులందరికీ ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇస్తాం అని అన్నారు. పింఛను పెంచిన మొత్తాన్ని రూ.4 వేలు జులై 1 నుంచి ఇస్తాం. పింఛను పెంపు వల్ల 65 లక్షల మందికి లబ్ది జరుగుతోంది. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ చేస్తాం. కొన్ని రకాల వ్యాధి బాధితులకు రూ.10వేలు పింఛను ఇస్తాం. స్కిల్ డెవలప్‌మెంట్‌కు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. వ్యవసాయ రంగంలోనూ స్కిల్ డెవలప్‌మెంట్ అమలు చేస్తాం. గంజాయి నియంత్రణకు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయగా.. ఈ కమిటీలో సభ్యులుగా హోం, విద్య, ఎక్సైజ్, గిరిజనశాఖ మంత్రులు ఉంటారు. గంజాయి సమస్యను అరికట్టేందుకు కట్టుబడి ఉన్నాం. రాష్ట్రంలో గంజాయి అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకున్నాం. కమిటీ ఇచ్చిన సూచనల మేరకు చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. పేదవాడికి నాణ్యమైన భోజనం అందించేందుకు అన్న క్యాంటీన్లను మళ్లీ ప్రారంభిస్తున్నాం. మొదట 183 అన్న క్యాంటీన్లు ఒకేసారి ప్రారంభిస్తాం.. త్వరలో మరో 20 అన్న క్యాంటీన్లను తెరుస్తాం. వైఎస్ఆర్ ఆరోగ్య వర్సిటీ పేరును ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీగా మార్చాం. వర్సిటీ పేరు మార్పు వల్ల వైద్యులు అనేక ఇబ్బందులు పడ్డారు. దీంతో వైద్యులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు ఆ పేరును మార్పు చేశాం. రాష్ట్రంలో నైపుణ్య గణన కార్యక్రమానికి, రాష్ట్ర ఏజీగా దమ్మాలపాటి శ్రీనివాస్‌ను నియమిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి వివరించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# చెవిరెడ్డి అక్రమాలు జిల్లాలో సాగనివ్వం

## ప్రభుత్వ ఆస్తులు జోలికి ఎవరు వచ్చినా అడ్డుకుంటాం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

## ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో సీఎంఆర్ ఇన్ఫ్రా పనులను అడ్డుకున్న ఎమ్మెల్యే

## చెవిరెడ్డి అక్రమాలపై సీఎం కార్యాలయానికి ఫిర్యాదు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)
చిత్తూరు జిల్లాకు చెందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆగడాలను జిల్లాలో సాగనివ్వమని ఒంగోలు ఎంపీ దామచర్ల జనార్ధన్ రావు హెచ్చరించారు. ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సీఎంఆర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేపట్టిన నిర్మాణాన్ని ఎమ్మెల్యే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో సైకో జగన్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్తులపై కన్నేసింది అన్నారు. అందులో భాగంగానే ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణములో 40 సెంట్లు భూమిని రూ.2 లక్షల 33 వేలకు లీజుకు తీసుకొని సబ్ లీజులు ఇచ్చారన్నారు. ప్రస్తుతం వీటిలో నిర్మాణాలు చేపట్టారు అన్నారు. గతంలోని ఇక్కడున్న ప్రజా ప్రతినిధి అతి తక్కువ ధరలకే అతిసి ఆస్తులను లీజుకు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి తీవ్రంగా గండి కొట్టారన్నారు. అదే బాటలో చెవిరెడ్డి కూడా ఈజీ మనీ ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 15 అత్యంత ఖరీదైన ప్రాంతాలలో భూములను లీజుల పేరుతో దండుకున్నారన్నారు. వీటన్నిటి పైన సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఇది ప్రజా సొమ్మని, దీనిని అప్పనంగా ఎవరు స్వాధీనం చేసుకోవాలని చూసిన ఒప్పుకునేది లేదన్నారు. ఆంధ్ర పుష్ప అని పిలవబడే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే (తరువాయి 4లో...)

# బిచాణా ఎత్తేసిన 'ఆదాల' సోషల్ మీడియా

- వెంటనే ఖాళీ చేయాలని ఆదాల హుకుం
- సోషల్ మీడియాతో తన ప్రతిష్ట మంట కలిసిందని ఆవేదన
- తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో చెరగని మచ్చగా సోషల్ మీడియా తప్పిదాలు
- వెచ్చించిన రెండు కోట్లు బూడిదలో పోసిన పన్నీరే
- సోషల్ మీడియా వల్ల దారుణ నష్టం జరిగిందని ఇప్పటికే ఆదాలకు చెప్పిన పలువురు నేతలు
- ఆదాల కార్యాలయం గ్రూపులోనే ధ్వజమెత్తిన వైసీపీ నేతలు
- కంప్యూటర్లు, ఫర్నిచర్ మొత్తం అల్లుడు కిరణ్ రెడ్డి ఇంటికి మార్చిన సిబ్బంది
- క్యాబిన్‌లు మొత్తం వెంటనే తీసివేయాలని ఆదాల ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, జూన్ 24)
సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతిలో దాదాపు 35 వేల ఓట్లతో ఘోర పరాజయం చెందడంతో దిద్దుబాటు చర్యల్లో పడ్డారు. దాదాపు 16 నెలల కాలంలో రెండు కోట్ల రూపాయలతో సోషల్ మీడియాలో నిరంతరం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా ఆదాల ప్రభాకర్ రెడ్డి పగడ్బందీ వ్యూహరచన చేశారు. తలచింది ఒకటైతే జరిగింది. (తరువాయి 4లో...)



# మొదలైన ఫీల్డ్ అసిస్టెంట్లు...

## రేషన్ డీలర్ల రాజీనామా పర్వం

## పోస్టుల కోసం టీడీపీ నేతల ప్రయత్నాలు

## ఈ సారి పాత డీలర్లకే కేటాయించే అవకాశం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 24)
నియోజకవర్గంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్ల రాజీనామాల పర్వం ఆరంభమైంది. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్లు ఇప్పటికే స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. పెద్దారవీడు మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఇద్దరు, వైడిపాడు, మద్దలకట్ల, రేషన్ డీలర్ పెద్దారవీడు ఒక్కరూ మాత్రమే రాజీనామా చేశారు. మిగిలినవారు అధికారులు తొలగించే వరకు కొనసాగాలని భావిస్తున్నట్లు తెలిసింది. వైసీపీ ప్రభుత్వం హయాంలో నియమితులైన డీలర్లు, పీల్డ్ అసిస్టెంట్లను పూర్తిగా ప్రక్షాళన చేయాలని టీడీపీ నాయకులు భావిస్తున్నారు. నియోజకవర్గంలో సుమారు వంద మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, మరో వందమంది డీలర్లు ఉన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎలాగైనా తొలగిస్తారనే ఉద్దేశంతో వారు స్వచ్ఛందంగా తప్పుకున్నారు. అధికశాతం మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్లు వైసీపీ కార్యకర్తల్లాగా వ్యవహరించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మస్టర్లు వేసే విషయంలో పక్షపాత వైఖరి అవలంభించారు. డీలర్లు కూడా అనేక మంది రేషన్ సక్రమంగా పంపిణీ చేయలేదు. ప్రతినెలా పదో తేదీలోగా అరకొరగా పంపిణీ చేసి అధికశాతం బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆపార్టీ నాయకులకు, డీలర్లకు బియ్యం వ్యాపారం కల్పవృక్షంగా మారింది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావటంతో ప్రక్షాళనకు రంగం సిద్ధమైంది. నియోజకవర్గ టీడీపీ నాయకుడు గూడూరి ఎరిక్షన్ బాబు వద్దకు టీడీపీ నాయకులు వెళ్లి ఆ పోస్టులు ఇప్పించాలని కోరుతున్నారు. గ్రామాల్లో స్థానిక నాయకులు, ముఖ్య కార్యకర్తలు, పీల్డ్ అసిస్టెంట్లు, డీలర్ పోస్టులను అధికశాతం మంది అడుగుతుండటంతో పోటీ తీవ్రమైంది. అన్ని గ్రామాల్లో స్థానిక నాయకులతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తులను డిలర్లుగా, పీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని భావిస్తునట్లు తెలిసింది. ఈనెల 20 నుంచి రేషన్ షాపులకు పౌరసరఫరాల గిడ్డంగుల నుంచి నిత్యవసర సరుకులను సరఫరా ప్రారంభమైంది. దీంతో ప్రస్తుతం కొనసాగుతున్న డీలర్లకే ఈ నెల సరుకులు పంపిణీ బాధ్యతలు ఇవ్వనున్నట్లు సమాచారం. రాజీనామాలు చేయకుండా కొనసాగుతున్న వారిని పంపించేందుకు ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# పొంచి ఉన్న ప్రమాదం

## ఇళ్ల మధ్య విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 24)
మండలంలోని బి చేర్లోపల్లి గ్రామంలో మెయిన్ రోడ్డులో ఓ ఇంటి ఆవరణలో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. 10 ఏళ్ల క్రితం ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. ఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చేతికి అందే ఎత్తులో ఉండటంతో.. ఏదైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఆ ఇంటి వాసులు వాళ్లు భయపడుతున్నారు. ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నారని,.. దీనివల్ల వారికి ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎలా అని వాపోతున్నారు. ఇంటి ఆవరణలోకి రావాలంటేనే భయంగా ఉందని.. దానినుంచి అప్పుడప్పుడు నిప్పురవ్వలు చెలరేగుతున్నాయని అంటున్నారు. వర్షాలు పడినప్పుడు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ విద్యుత్ ప్రసారం అవుతుందని అంటున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కు బిక్కుమంటూ ఆ ఇంట్లో జీవనం సాగిస్తున్నామంటున్నారు. ట్రాన్స్ఫారం చుట్టూ చిల్లచెట్లు కంప పెరగటంతో

4

# ప్రజా ఫిర్యాదుల మీకోసం ప్రారంభించిన కలెక్టర్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 24)
ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత, సమయపాలన అతి ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) అయిన. "మీకోసం" కార్యక్రమాన్ని సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, డివిజన్ కార్యాలయాలతోపాటు జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లోనూ అధికారులు నిర్వహించారు. ప్రకాశం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ ఆర్ శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, మాధురి ప్రజల నుంచి ఫిర్యాదులు విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 214 అర్జీలు వచ్చాయి. నీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత (తరువాయి 4లో...)






# చెవిరెడ్డి అక్రమాలు జిల్లాలో సాగనివ్వం







కాకముందు అతని ఆస్తులు ఏమిటో వివరించాలని డిమాండ్ చేశారు. అక్రమ సంపాదనలతో ఎన్నికలలో అడ్డగోలుగా డబ్బు పంపిణీ చేసి గెలవాలని ప్రయత్ని స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికలలో ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంటింటికి బియ్యం బస్తాలు, మద్యం గిఫ్ట్ బాక్స్‌లు, చీరలు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆస్తుల జోలికి వస్తే ఎంతటి వారినైనా వదిలేది లేదని హెచ్చరించారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపిలు ప్రజలకు కంకణ బద్ధులై ఉంటారన్నారు. ఎటువంటి ఆక్రమాలకు పాల్పడిన వదిలేది లేదని అన్నారు. కార్యక్రమానికి ముందుగా ఆర్టిసి ఆర్ఎంను పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం

ఇప్పుడు ఈ విధంగా ఉంటదో అన్ని భయాందోళనకు గురవుతున్నారు. ఆ రహదారిలో నిత్యం బద్వీడు, పెగళ్లపాడు, చెట్లమీట్ల, రాజం పల్లి కేంద్ర విశ్వవిద్యాలయానికి స్కూల్ బస్సు, ప్రైవేట్ పాఠశాల బస్సులు నిత్యం ఆ రహదారిపై తిరుగుతున్నాయి. గ్రామంలో జడ్పీ హైస్కూల్ కు చిన్నపిల్లలు వెళ్లాలన్న మరియు మూగజీవులు పంట పొలాలకు వెళ్లాలన్న ఆ రహదారిపైనే వెళ్లవలసి ఉన్నది. దీనిపై పలుమార్లు విద్యుత్శాఖ అధికారులకు విన్నవించినా.. వారు పట్టించుకోవటం లేదని వారు వాపోతున్నారు. ఇటీవల అధికారులకు తమ సమస్య వివరించామని ఆ ఇంటివాళ్లు చెబుతున్నారు. విద్యుత్ స్తంభాన్ని అక్కడినుంచి తొలగించాలని ఆమె విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించినా ఫలితం లేదని వారు వాపోతున్నారు. విద్యుత్ స్తంభం తొలగించేందుకు అధికారులు రూ.20 వేల నుంచి 50 వేలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి పరివర్తకం ఎత్తు పెంచి ప్రమాదాలను నివారించాలి అన్ని గ్రామస్తులు కోరుతున్నారు.




# బిచాణా ఎత్తేసిన 'ఆదాల' సోషల్ మీడియా

ఒకటి అన్నట్లు సోషల్ మీడియా ప్రచారం వల్ల ఆదాల ప్రభాకర్ రెడ్డికే భారీ డ్యామేజీ జరిగింది. సాక్షాత్తు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వైవీ రామిరెడ్డి రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఆదాల సోషల్ మీడియాకు ఖర్చు చేశారని కోటంరెడ్డి వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా వీరు నిరంతరం పని చేశారని, స్వయంగా ప్రకటించారు. దీనికి బహిరంగ క్షమాపణ కూడా తెలిపారు. ఈ విషయం ఆదాల ప్రభాకర్ రెడ్డి రాజకీయ జీవితానికి తీరని మచ్చగా మారడంతో పాటు అన్ని వేళ్లు ఆయన వైపు చూపడంతో సోషల్ మీడియా విభాగాన్ని వెంటనే ఖాళీ చేయాలని ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయం గ్రూపులోనే సోషల్ మీడియా విభాగంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. భారీ తప్పిదమని వారు పేర్కొన్నారు. సోషల్ మీడియా విభాగంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటర్లు, ఇతర ఫర్నిచర్ ను ఆదాల ప్రభాకర్ రెడ్డి అల్లుడు నివాసానికి తరలించారు. అలాగే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాబిన్లను కూడా తొలగించే పనిలో పడ్డారు. ఆదాల సోషల్ మీడియా వల్ల తాము తీవ్రంగా నష్టపోయినట్లు పలువురు నేతలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దాదాపు రెండు కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరులాగా మారడంతో ఆదాల ప్రభాకర్ రెడ్డి నివాసంలో ప్రత్యేక క్యాబిన్లతో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా విభాగం ఇక కనుమరుగు కానుంది.

# ప్రజా ఫిర్యాదుల మీకోసం ప్రారంభించిన కలెక్టర్





అధికారులను అప్పటికప్పుడే కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు తమ లాగిన్లోకి వచ్చిన ఆర్జీలను రెగ్యులర్‌గా పరిశీలిస్తూ, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పిటిషన్ల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని ఆయన పునరుద్ఘాటించారు. స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్థికపరమైన, న్యాయపరమైన అంశాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎన్నికల విధుల నిర్వహణలో ఉత్తమ పనితీరు చూపిన అధికారులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందించారు.








## వైభవంగా అంకాలమ్మ తల్లి తిరునాళ్లకు పోటెత్తిన భక్తులు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 24)
మండలంలోని దాసళ్ళపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ అంకాలమ్మ తల్లి తిరునాళ్ల అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పొంగళ్లు పెట్టి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఈ గ్రామానికి చెందిన సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారు కూడా తిరునాళ్ల సందర్భంగా గ్రామానికి చేరుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు తిరునాళ్లకు వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దేవాలయంను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. తిరునాళ్లలో ఆదివారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం సాయంత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కొలువు తీరిన ఉత్సవమూర్తులకు భక్తులు భక్త్యంజలులు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు రామాయణం, భగవద్గీత, భాగవతం వంటి పవిత్ర గ్రంథాలు.. కావ్యాలలోని పద్యాలను శ్లోకాలను గానం చేశారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ద్రావిడ దేశం కృష్ణారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)
రెండు రోజుల పర్యటన కోసం ఆంధ్రప్రదేశ్ వచ్చిన పద్మశ్రీ సంతోష్ యాదవ్ ఆదివారం ఒంగోలులో కార్యక్రమం అయిన తర్వాత ఈ రోజు విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి కార్యాలయంలో కలిసి నాలుగో సారి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసిన సందర్భంగా అభినందనలు తెలిపారు. జై శ్రీకృష్ణ బీసీ సమితి వ్యవస్థాపకులు కృష్ణారావు కూడా ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలియజేశారు. సంతోష్ యాదవ్, ద్రావిడ దేశం కృష్ణారావు విజయవాడ వచ్చి అభినందనలు తెలియజేసినందుకు ముఖ్యమంత్రి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజల ఆకాంక్షలను శ్రద్ధాశుద్ధితో నెరవేర్చండి

**రూరల్ వైసీపీ నాయకులు విజ్ఞప్తి**
**ప్రజలు ఇచ్చిన తీర్పును మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నాం**
**రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ కార్యదర్శి హరిబాబు యాదవ్**
**కక్షసాధింపు చర్యలు, హింసాత్మక దాడుల సంస్కృతి మంచిది కాదు**
**కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్**
**ప్రజలు ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా స్వీకరించి మంచి పనులు చేయండి**
**రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య**
**తీవ్ర భయాందోళనలో గిరిజన బిడ్డలు**
**జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాలకీర్తి రవికుమార్**
**కార్యకర్తకు అండగా పార్టీ అధినాయకత్వం ప్రత్యేక ప్రణాళిక**
**నిస్వార్ధ ప్రజా సేవకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డిపై**
**బురదజల్లే ఆరోపణలు సరికాదు**
**మీడియా సమావేశంలో వైసీపీ నేతలు**




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 24)
ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విభిన్నమైన తీర్పును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నామని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి, శాసనసభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఇచ్చిన మంచి విజయాన్ని గొప్ప బాధ్యతగా తీసుకునని ప్రజలు ఆంక్షలను నెరవేర్చే విధంగా మంచి పనులు చేయాల్సిన గురుతరబాధ్యత గెలుపొందిన తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులపై ఉందన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఒకరికొకరు స్నేహపూర్వకంగా మెలగాల్సిన పరిస్థితుల్లో దాడుల సంస్కృతి మంచిపద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన విజయంతో మూడోసారి గెలుపొందిన తరుణంలో నెల్లూరు రూరల్ ప్రజలకు అనేక మంచి పనులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమంలో అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన వెల్లడించారు. ప్రజలు మనకు ఇచ్చిన గొప్ప విజయాన్ని కాదని ప్రజాస్వామ్యంలో ఎన్నడు లేని విధంగా ప్రత్యర్థి పార్టీల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులుపైన దాడులకు పాల్పడడం, బెదిరింపులు చేయడం అనేది మంచి సాంప్రదాయం కాదని కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో దివంగత నాయకులు కలిగి యానాదిరెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరుల తర్వాత వరసగా ఒకే నియోజకవర్గం నుంచి గెలిచిన ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించేందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నామని, అయితే ఆ విజయంతో ఎంతో ఆదర్శంగా, హుందాగా రాజకీయాలు చేయాలిగాని, ఎప్పుడు లేని విధంగా ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానుల పైన కక్షసాధింపు ధోరణిలో హింసాత్మకమైన దాడులు చేయడం కరెక్ట్ కాదన్నారు.

ప్రజా నాయకులు, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి లాంటి పెద్దమనిషి పైన కొందరు టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకులు అవగాహన లేని ఆరోపణలు చేస్తూ బురదలడం మంచిపద్ధతి కాదన్నారు. ప్రజలు ఇచ్చిన మంచి విజయంతో రూరల్ నియోజక`వర్గంలో మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే మేము కూడా సంతోషించి ప్రశంసిస్తామని స్వర్ణ వెంకయ్య పేర్కొన్నారు. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గిరిజన బిడ్డలు తీవ్ర భయాందోళనలో ఉన్నారని, వారందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం పాపమా..?? అని ప్రశ్నించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని గిరిజన బిడ్డలందరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున జిల్లా వైసీపీ ఎస్టీసెల్ విభాగంతో పాటు పార్టీ అధిష్టానం అంతా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఏది ఏమైనా ఇటువంటి హింసాత్మకమైన దాడులు బెదిరింపుల సంస్కృతి మంచి పద్ధతి కాదని, ప్రజాస్వామ్యంలో ఎవరైనా వారికి నచ్చిన పార్టీకి ఓటు వేయడం మద్దతు పలకడం అనే హక్కు ఉందన్న విషయాన్ని అధికార పార్టీ శాసనసభ్యులు, నాయకులు తెలుసుకోవాలని నాయకులు అభిప్రాయపడ్డారు. మన పక్కనే ఉన్న సిటీ నియోజకవర్గ ఎంతో ప్రశాంతతగా ఉందని అక్కడ ఎటువంటి గొడవలు, దాడులు, రాజకీయ కక్షసాధింపులు, బెదిరింపులు లేవన్న విషయాన్ని కూడా నెల్లూరు రూరల్ నియోజకవర్గం టిడిపి శాసనసభ్యులు, నాయకులు, కార్యకర్తలు గమనించాలని ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజలు వరుసగా మూడుసార్లు ఇచ్చిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరోసారి ఎమ్మెల్యేగా గెలిచేందుకు ప్రజల మద్దతు కూడగట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న విషయాన్ని కూడా టిడిపి నాయకులు గుర్తుపెట్టుకోవాలని ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# ప్రాంగణ ఎంపికలలో 165 మంది శ్రీహర్షిణి విద్యార్థులు ఎంపిక




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)
శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆదివారం ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలలో మొత్తం 165 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. హైదరాబాదుకు చెందిన టెక్ మహేంద్ర కంపెనీకి 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 2.5 లక్షలు, బెంగళూరుకు చెందిన ఆల్ సెక్ కంపెనీకి 36 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 2.13 లక్షలు, హైదరాబాదుకు చెందిన సుతర్ ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీకి 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు వీరి సంవత్సర వేతనం 3 లక్షల రూపాయలు, హైదరాబాదుకు చెందిన ఏసీఈ కంపెనీకి 60 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి ఏడాది వేతనం 2.4 లక్షలు, హైదరాబాదుకు చెందిన అరబిందో ఫార్మసీ కంపెనీకి 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 2 లక్షలు, ఒంగోలుకు చెందిన , స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్స్ స్కిల్స్ అకాడమీకి 23 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం రూ.1.8 లక్షలు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీహర్షిణి అని తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు ప్రాంగణ ఎంపికల ద్వారా 775 మంది విద్యార్థులను వివిధ కంపెనీలలో ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. దీనికి కారణం కళాశాల స్థాపించిన మొదటి ఏడాది నుంచి కేవలం డిగ్రీ మాత్రమే గాక డిగ్రీ చేరిన విద్యార్థికి మొదటి సంవత్సరం నుంచి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకుని క్యాంపస్ ప్లేస్మెంట్స్ కావలసిన అర్థమెటిక్, రీజనింగ్,సాఫ్ట్ స్కిల్స్ మొదటి సంవత్సరం నుంచి విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుంది అని తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏవో ర్యాంకర్స్ శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక, అధ్యాపకేతల సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# జిల్లా వైసీపీ శ్రేణుల పై జరుగుతున్న హింసాత్మక ఘటనల పై ఎస్పీకి ఫిర్యాదు

**రూరల్ వైసీపీ ఇన్చార్జ్ ఆదాల**
**ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సానుకూల స్పందన**
**మాజీ మంత్రి కాకాణి**
**జిల్లా ఎస్పీని కలిసిన వైసీపీ నేతలు ఆదాల, కాకాని, పర్వతరెడ్డి, మేరిగ**
**జిల్లాలో జరుగుతున్న హింసాత్మక దాడుల వివరాలను ఎస్పీకి వివరించిన నాయకులు**
**జిల్లాలో వైసీపీ నాయకులు, కార్యకర్తల లక్ష్యంగా చేసుకొని చేస్తున్న దాడులపై ఫిర్యాదు**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 24)**

2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం అధికారం పొందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను లక్ష్యంగా చేసుకొని చేస్తున్న హింసాత్మకమైన దాడులు, బెదిరింపులు, దౌర్జన్యాలపై సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ కు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సమిష్టిగా కలసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఎన్నికల ఫలితాల అనంతరం నియోజకవర్గాల వారీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులపై జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ కు మాజీమంత్రి నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి సర్వేపల్లి వైసీపీ ఇన్చార్జ్ కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పర్వతరెడ్డి






చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ, గూడూరు వైసీపీ ఇన్చార్జ్ మేరిగ మురళీధర్ తదితరులు ఫిర్యాదు చేసి సంబంధిత వివరాలను, హింసాత్మక సంఘటనలను క్షుణ్ణంగా వివరించారు. జిల్లా వైసీపీ అగ్ర నాయకుల ఫిర్యాదులను వినిన జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ ఎటువంటి హింసాత్మకమైన సంఘటనలను ఉపేక్షించే ప్రసక్తే లేదని, ఎవరు కూడా ఇటువంటి బెదిరింపులకు భయపడవద్దని ప్రస్తుతం జిల్లాలో అనేక దాడులు బెదిరింపులు జరుగుతున్నాయని తనకు చేసిన ఫిర్యాదు పట్ల ఎస్పీ సానుకూలంగా స్పందించారు. అనంతరం మాజీ మంత్రి నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 25 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఏనాడు కూడా ఇటువంటి నీచమైన హింసాత్మకమైన సంస్కృతిని, సాంప్రదాయాలను చూడలేదన్నారు. కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమే ప్రత్యర్థులుగా ఉండి ఎన్నికల అనంతరం స్నేహభావంతో ఒకరితోఒకరు కలిసిమెలిసిపోయేవాళ్ళమని కానీ నేడు అందుకు భిన్నంగా ఎన్నికల్లో ఓడిన ప్రత్యర్థి పార్టీల నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని కక్షసాధింపు చర్యలు, అదిరింపులు, బెదిరింపులు, దౌర్జన్యాలు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లు అవుతుందని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. వీటన్నిటి పైన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందని అందుకు జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించి ఎట్టి పరిస్థితుల్లోనూ బెదిరింపులు, దౌర్జన్యాలు, దాడులకు అవకాశం లేకుండా చర్యలు చేపడతానని, ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా చూస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం సంతోషకరమని వైసీపీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఎన్నికల అనంతరం జిల్లాలో జరుగుతున్న హింసాత్మకమైన సంఘటనపై జిల్లా ఎస్పీని కలసి పూర్తి వివరాలను తెలియజేయడం జరిగిందని, బాధ్యులైన వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందని మాజీ మంత్రి, సర్వేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాకాని గోవర్ధన్ రెడ్డి చెప్పారు. తమ ఫిర్యాదు పట్ల జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షులు, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్నాటి కోటేశ్వర రెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, బొబ్బల శ్రీనివాస యాదవ్, వెంకట శేషయ్య, భాస్కర్ గౌడ్, వై.వి.రెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు ఉన్నారు.

# ఈహెచ్ఎస్ కార్డుల సమస్యలు పరిష్కరించాలి

**ఆరోగ్య శాఖ మంత్రికి వినతి**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)**

ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈ హెచ్ ఎస్) కార్డు అమలలో ఉన్న సమస్యలను పరిష్కరించి మెరుగైన వైద్యం అందేలా సత్వర చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి వై సత్య కుమార్‌కు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ ప్రధాన కార్యదర్శి జీవి సత్యనారాయణ సంఘటన కార్యదర్శి సి హెచ్ శ్రావణ్ కుమార్ కోశాధికారి ఎం.సురేష్ కుమార్ కృష్ణాజిల్లా అధ్యక్షులు బి రఘునాథ్‌లు వినతి పత్రం ఇచ్చి కోరారు. నేడు విజయవాడ సెక్రటేరియట్ నందు ఆరోగ్య కుటుంబ సంక్షేమ, రైతు విద్యాశాఖ మంత్రి వై.సత్య కుమార్‌ను ఆపస బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా వారు మంత్రి దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ఈ హెచ్ ఎస్ క్యాష్ ట్రీట్మెంట్ కొన్ని ఆసుపత్రుల్లో అనుమతించడం లేదని, మెడికల్ రీయింబర్స్మెంట్ సౌకర్యం సమాంతరంగా శాశ్వతంగా కొనసాగించాలని, మెడికల్ బిల్స్ అప్లోడ్ చేయడానికి ఉండే కాల పరిమితిని ఆరు నెలల నుంచి సంవత్సరానికి పెంచాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ సీలింగ్ అమౌంట్ ప్రస్తుతం ఉన్న రెండు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచాలని, క్యాష్ లెస్ ట్రీట్మెంట్‌ను చెన్నై బెంగళూరు హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రధాన ఆసుపత్రిలో కల్పించాలని, 45 ఏళ్లు దాటిన ఉద్యోగులకు ప్రతి ఏడాది మాస్టర్ హెల్త్ చెకప్ చేసుకునేలా అవకాశం కల్పించాలని, ఈహెచ్ఎస్ ద్వారా పేషంట్ అడ్మిట్ అయిన 12 గంటల లోపు అప్రూవల్ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.

# ముంపు గ్రామాల ప్రజలకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలి

**వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిచేయాలి**
**ఏపీ రైతు సంఘం డిమాండ్**



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 24)**

కరువు కాటకాలకు నిలయమైన పశ్చిమ ప్రకాశం ప్రజానీకానికి వరప్రసాదమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేసి కృష్ణా జలాలను ఈ ప్రాంతానికి అందించాలని, ముంపు గ్రామాల ప్రజలకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి హనుమారెడ్డి, కె వీరారెడ్డిలు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా పశ్చిమ ప్రకాశం పాలకుల నిర్లక్ష్యానికి గురైందని, దీంతో ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబడి పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నయం లేని పశ్చిమ ప్రకాశానికి వెలిగొండ ప్రాజెక్టు శరణ్యమని అన్నారు.

కొల్లం వాగు సమీపంలో హెడ్ రెగ్యులేటరీ నిర్మాణ పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సోరంగ మార్గంలో పై నుంచి పెచ్చులు రాలుతున్నాయని, ఇలాగే కొనసాగితే సోరంగ మార్గం రాళ్లు రప్పలతో నిండిపోయే ప్రమాదం ఉందని, కావున ఇప్పటికైనా సొరంగ మార్గం పైన కాంక్రీట్‌తో నిర్మాణ పనులు పకడ్బందీగా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సోరంగ మార్గంలో మట్టి నిల్వలు పెరిగిపోయాయని వీటిని తక్షణమే తొలగించాలని వారి డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ క్రింద నిధులు మంజూరు చేయకపోగా మరోవైపు ప్రాజెక్టు పూర్తి అయిందని, జాతికి అంకితం చేస్తున్నానని చెప్పడం జగన్మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా ముంపు గ్రామాల బాధితుల ఆవేదనను అర్థం చేసుకుని, నూతన ప్రభుత్వం వారికి ఆర్ఆర్ ప్యాకేజీ కింద నిధులను మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను చేపట్టి 28 సంవత్సరాలు దాటుతున్నప్పటికీ నేటికీ పనులు పూర్తి కాకపోవడం ఈ ప్రాంత ప్రజలను తీవ్ర అన్యాయాన్ని గురిచేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి అయితే ప్రకాశం, నెల్లూరు, కడప ఉమ్మడి జిల్లాలలోని 32 మండలాలకు సాగునీరు, త్రాగునీరు లభిస్తుందని అన్నారు. అందులో భాగంగా 4,32,000 ఎకరాలకు సాగునీరు, 16 లక్షల 50 వేల మంది ప్రజలకు డ్రింకింగ్ వాటర్ అందనుందన్నారు. ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుందా? అని ఈ ప్రాంత ప్రజలు కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. హనుమారెడ్డి కె.వీరారెడ్డిలు అన్నారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు రైతు సంఘం నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేండ్ల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కె ఖాసిం, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పివి. కొండయ్య, ఎస్ వెంకటేశ్వర్లు, తర్లుపాడు మండల సిపిఐ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, వైపాలెం నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు మన్నే సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి బాణాల రామయ్యలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన తంగిరాల అశోక్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జూన్ 24)**

నారా లోకేష్ మంత్రిగా బాధ్యతలు చేయబడుతున్న సందర్భంగా సోమవారం సచివాలయంలో జరిగిన కార్యక్రమానికి నారా లోకేష్ ఆహ్వానం మేరకు యర్రగొండపాలెం నియోజకవర్గ పెద్ద దోర్నాల మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ యూత్ వింగ్ తరపున భారతీయ జనతా యువ మోర్చా కోస్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ తంగిరాల అశోక్ రెడ్డి హాజరై నారా లోకేష్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# బోరుకు మరమ్మతులు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 24)**

పొదిలి 3వ వార్డులోని డీప్ బోర్ రిపేర్ ఉండడంతో ప్రజలు బూత్ నాయకులకు విషయాన్ని తెలియజేశారు. సమస్య తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తక్షణమే బోరు రిపేర్ చాయలని కమిషనర్‌ను ఆదేశించారు. దీంతో తక్షణమే స్పందించిన మునిసిపల్ కమిషనర్ మెకానిక్‌లను పంపి బోర్ రిపేర్‌కు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ షేక్ ఖాదర్బాష (బుజ్జి), జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ రసూల్ మహమ్మద్, నజీర్, జమీర్, జహీర్ గోరా, మహబూ, జిలానీ, అహేమద్ పాల్గొన్నారు.

# ప్రభాకర్‌రెడ్డి వేమిరెడ్డి అను నేను...

**ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన వీపీఆర్**
**హర్షాతిరేకాల మధ్య సగర్వంగా సంతకం**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 24)**

ప్రభాకర్‌రెడ్డి వేమిరెడ్డి అను నేను.. లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమా ధికారాన్ని, సమగ్రతను కాపాడతానని, నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నామంటూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో ప్రమాణ స్వీకారం చేశారు. 18వ లోక్ సభ ప్రారంభమైన నేపథ్యంలో తొలిగా ప్రొటెం స్పీకర్‌గా భత్రుహరి మహతబ్‌ని ఎన్నుకోగా.. ఆయన చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

# రక్షణ శాఖ మంత్రి రాజ్ నాధ్ సింగ్‌తో రూప్ కుమార్ యాదవ్ భేటీ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 24)**

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ సోమవారం న్యూఢిల్లీలోని పార్లమెంట్లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు రూప్ కుమార్ యాదవ్ అభినందనలు తెలిపారు.



# ప్రారంభ దశలో నోటి క్యాన్సర్ గుర్తించాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)

జి.జి.హెచ్ ఒంగోలులో జరుగుతున్న క్యాన్సర్ శిక్షణ తరగతులు పాపులేషన్-బేస్డ్ స్క్రీనింగ్ సాధారణ ఎన్‌సీడీల కోసం జనాభా-ఆధారిత స్క్రీనింగ్ కోసం హేతుబద్ధత భారతదేశం యొక్క ఎన్‌హెచ్‌ఎం,ఎన్‌సీడీలు మూడు సాధారణ క్యాన్సర్‌ల కోసం జనాభా-ఆధారిత స్క్రీనింగ్‌ను ప్రవేశపెట్టింది, ఈ కార్యక్రమాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. కమ్యూనిటీ-స్థాయి స్క్రీనింగ్ ఎన్‌సిడిలను ముందస్తుగా గుర్తించడం మరియు నాణ్యమైన చికిత్సను అని చెబుతుంది. ఇది అట్టడుగు జనాభాకు. అమలు సాధారణ ఆరోగ్య వ్యవస్థలో విలీనం చేయబడుతుందన్నారు. ప్రణాళిక, పర్యవేక్షణ, నివేదిక కోసం జిల్లా ఎన్‌సీడీ సెల్ మద్దతు ఇస్తుంది. లక్ష్యాల కింద జనాభా-ఆధారిత స్క్రీనింగ్, క్రమబద్ధమైన తనిఖీల కోసం నిర్దిష్ట జనాభా, మధుమేహం, రక్తపోటు, సాధారణ క్యాన్సర్‌ల వంటి పరిస్థితులపై దృష్టి సారిస్తుంది. ఈ ప్రోయాక్టివ్ విధానం ముందస్తుగా గుర్తించడం, జోక్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందులో భాగముగా సర్వజన ఆసుపత్రిలో ప్రాథమిక, పట్టణ ఆరోగ్య వైద్యాధికారులకు ,యమ్.ఎల్.హెచ్.పి.లకు ఏ.యన్.యమ్.లకు కాన్సర్ నివారణకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. క్యాన్సర్‌ను గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని జిల్లా యన్.సి.డి నోడల్ అధికారిణి డాక్టర్ భగీరధి చెప్పారు. ప్రకాశం జిల్లా ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలోని సెమినార్ హాల్లో జరుగుతున్న క్యాన్సర్ స్క్రీనింగ్ మూడో బ్యాచ్ శిక్షణలో ఆమె మాట్లాడారు. నోటి క్యాన్సరన్ను ముందుగానే గుర్తించకపోతే శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించి ప్రాణాంతకం అవుతుందన్నారు. శిక్షకురాలు డాక్టర్ తిరుమలరావు అసిస్టెంట్ పొఫెసర్ , ప్రివెంటివ్ ఆంకాలజి నోడల్ అధికారి సర్వజన ఆసుపత్రి ఒంగోలు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ హ్యూమన్ పాపిల్లోమా (హెచ్పీవీ) వైరస్ కారణంగా వస్తుందన్నారు. వైరస్ సోకిన 10 నుంచి 15 ఏళ్ల తర్వాత క్యాన్సర్గా మారుతుందన్నారు. 9 నుంచి 14 ఏళ్ల వయస్సులో హెచ్పీవీ వ్యాక్సిన్ ఇస్తే ఈ క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు. 30ఏళ్లు దాటిన మహిళలు లక్షణాలు లేకపోయినా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వివాహమైన మహిళలు ఏటా పాపి స్మియర్ టెస్ట్ చేయించుకోవాలని యన్.సి.డి నోడల్ అధికారిణి డాక్టర్ భగీరధి తెలిపారు. డాక్టర్ బి. శ్రీదేవి పోఫసర్, హెడ్ కమ్యూనిటీ మెడిసన్ విభాగం మాట్లాడుతూ క్యాన్సర్ను ప్రాథమికంగా గుర్తించ గలిగితే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ను పూర్తిగా నయం చేసుకోవచ్చన్నారు. కౌమారదశ బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేయడం వల్ల 70 నుంచి 80 శాతం వరకు గర్భాశయ ముఖద్వారం ద్వారా క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గర్భకోశ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ ప్రియాంక, ఉప జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ మాధవీలత, అసిస్టెంట్ ప్రొఫసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన దామచర్ల సత్య



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ నందు హెచ్చార్డీ, ఐటీ, ఆర్టీజీఎస్ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన యువనాయకులు నారా లోకేష్‌ను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## రాజంపల్లి కొండపై ఉన్న ఏసు ప్రభు శిలువ ధ్వంసం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 24)

మండలంలోని రాజంపల్లి కొండపై ఉన్న ఏసు ప్రభు శిలువను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. ఈ ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. తిరుమలనాథ స్వామి ఆలయం వద్ద ఉన్న కొండపై గతంలో శిలువ ఏర్పాటు చేయగా హిందువుల ఆలయం సమీపంలో కొండపై శిలువ ఏర్పాటు చేయడంపై గతంలోనే వివాదం ఏర్పడింది. అయితే ఇప్పుడు శిలువను కూల్చివేయడంతో క్రైస్తవులు మండిపడుతున్నారు. విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం సిఐ రాము నాయక్ పోతంపల్లికి చేరుకొని ఎస్సీ పాలెం పెద్దలతో చర్చించారు. ఈ ఏసుప్రభు శిలను మత పెద్దలు వల్లప్పల ఆశీర్వాదం మంద చిన్న వెంకటయ్య వర్లపల్లి పాపయ్యను వారు గతంలో యేసుప్రభు శిలను స్థాపించారని తెలిపారు. గతంలో ఎస్సై రామకృష్ణ ఉన్నప్పుడు వివాదం చోటు చేసుకుంది. అనంతరం పెద్దారవీడు ఎమ్మార్వో దాసు ఘటన స్థలాన్ని పరిశీలించి, పాల్పడ్డ వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కానీ మంగళవారం బుధవారం గొడ్రాలి కొండ తిరుమలనాథ స్వామి తిరుణాల జరుగుతున్నా అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. అనంతరం ఎస్సై వెంకట సైదులు దోర్నాల ఎస్సై అంకమ్మరావు ఆధ్వర్యంలో పీకే టీమ్ ఏర్పాటు చేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బైక్ అదుపుతప్పి బోల్తా ఒకరు మృతి



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జూన్ 24)

మండలంలోని నల్లగుంట్ల సమీపంలో బైక్ అదుపుతప్పి బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన బేస్తవారిపేట మండలంలో చోటు చేసుకుంది. బేస్తవారిపేట నుంచి బ్రహ్మంగారి మఠం తిరుగు ప్రయాణంలో వస్తుండగా బేస్తవారిపేట గ్రామానికి చెందిన వ్యక్తి మృతి అని సమాచారం. తల్లీ కాశింబి తీవ్రంగా గాయపడింది. ది కుమారుడు దూదేకుల చిన్నకాశయ్య మృతిచెందారు.

## మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కరించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)

మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఒంగోలు నగర కమిటీ డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్మికుల ఒకటో డీజిల్ నష్టపాయిట్ వద్ద ఒకటో డివిజన్ మాస్టర్ పాయింట్ వద్ద గేట్ మీటింగ్లో సిఐడి ఒంగోలు నగర్ కార్యదర్శి పి.మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కారం చూపాలని, కార్మికులకు భద్రత కల్పించాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంగోలు నగరంలో మున్సిపల్ కార్మికులకు ఆప్కాస్ కార్మికులకు మెడికల్ 6000 రూపాయలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఆల్వేస్ ఇవ్వాలని, కోవిడ్ కార్మికులకు గత మూడు నెలల నుంచి వేతనాలు బకాయిలు ఉన్నాయని, అదనపు కార్మికులకు ఎనిమిది నెల నుంచి వేతనాలు ఇంజనీరింగ్ కార్మికులకు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కంప్యూటర్ ఆపరేటర్లకు సెమిస్కిల్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, స్కూల్లో స్వీపర్స్‌కు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్రపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులకు గత ఏళ్ల తరబడి పి.ఎఫ్ రికార్డు సరి చేయడం లేదని , ఈ.ఎస్.ఐ కార్డులు ఇవ్వాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని చీపుర్లు, పనిముట్లు, పుష్ కార్డులు, యూనిఫామ్ పూర్తిస్థాయిలో ఇవ్వాలని కార్మికుల కార్మికులు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, యూనియన్ నగర కార్యదర్శి యు.రత్నకుమారి, టి విజయ, సీహెచ్ అక్కేశ్వరరావు, ఎం.బాబు, సిహెచ్ సింహాద్రి,శ్రీదేవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు శ్రీకారం

### తొలిరోజే ప్రజల నుంచి మంచి స్పందన





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 24)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ నిర్వహించారు. మొదటి రోజే ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేశారు. కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్ఓ లవన్న, జెడ్పీ సీఈవో కన్నమ నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేసి త్వరగా పరిష్క రించాలనీ ఆదేశించారు. స్కూల్, హాస్టల్ ప్రవేశాలు, పెన్షన్లు, ఇరిగేషన్ ,హౌసింగ్, భూ సమస్యలు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల కు సంబంధించి ప్రజల నుంచి అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి సాంబశివారెడ్డి, డిపిఓ సుస్మిత, డిఎంహెచ్వో పెంచలయ్య, ఇరిగేషన్, విద్యుత్ శాఖల ఎస్ఈలు కృష్ణమోహన్, విజయన్, సమగ్ర శిక్ష పిఓ ఉషారాణి, డిటిసి చందర్, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ జేడీలు నాగేశ్వరరావు, మహేశ్వరుడు, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, హౌసింగ్,మెప్మా, డ్వామా, ఐసిడిఎస్ పిడిలు నాగరాజు,రవీంద్ర, వెంకట్రావు, హేనా సుజన్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య తదితర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నీలా సురేష్ బాబు బృందం దందాను నిలిపివేయాలి

## ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షుడు యం రమేష్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)**

అంగన్‌వాడీలపై రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ పేరుతో నీలా సురేష్ బాబు బృందం దందాను నిలిపివేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షుడు యం రమేష్ జిల్లా అధికారులను కోరారు. రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ సభ్యుడినంటూ నీలా సురేష్ బాబు అంగన్వాడీల ఫోన్ నెంబర్లు, చిరునామాలు అడిగి తీసుకునే హక్కు ఎవరిచ్చారన్నారు. ఐసిడియస్ పి.డి.అనుమతితో అంగన్‌వాడీ కేంద్రాలు, సిడిపిఓ కార్యాలయంలో విజిటింగ్, పరిశీలన చేస్తున్నానని అంగన్‌వాడీ వర్కర్లు ఫోన్ నెంబర్లు



అడగాల్సిన అవసరమే ముందున్నారు. మహిళలైన అంగన్వాడీల ఫోన్ నెంబర్లు ఆకతాయిలకు చేరితే అసభ్యంగా మెసేజ్లు ,వీడియో కాల్స్ చేసే ప్రమాదం ఉందన్నారు. దీంతో అంగన్వాడీల కుటుంబాల్లో గొడవలు జరిగే స్థితి వస్తుందన్నారు. మహిళలు, శిశువులు, బాలింతలు ఉండే అంగన్వాడీ కేంద్రాలకు రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ పేరుతో మహిళలు లేకుండా పురుషులను విజిటింగ్ కి ఎలా అనుమతి ఇస్తారన్నారు. గత 10 పదేళ్ల నుంచి సెంటర్స్, కార్యాలయాలు బిల్లులు, బ్యాంక్ బ్యాలెన్స్, విజిటింగ్ రిజిష్టర్స్,డైరీ, రికార్డుల పరిశీలించే నెపంతో తాగి సెంటర్లకి వెళ్ళడంతో అంగన్వాడీలు భయాందోళనకి గురి అవుతున్నారనన్నారు. రికార్డులు పరిశీలించే నెపంతో రికార్డులు ముందు వేసుకొని మా సంగతేటంటూ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్నామని చందాలు ఇవ్వాలని బేరసారాలుకి దిగుతున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో దర్శి ప్రాజెక్టులో సెంటరుకు 1000రూపాయలు, కొండెపిలో 250, టంగుటూరులో 280, మద్దిపాడులో 100 రూపాయలు వసూలు చేసారన్నారు. రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ పేరుతో జరిగే దందాపై జిల్లా ఉన్నతాధికారులు విచారించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మహిళలు లేకుండా విజిటింగ్, రికార్డులు పరిశీలనకు అనుమతించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని, పురుషులు రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ పేరుతో సెంటర్ల విజిటింగ్, రికార్డులు పరిశీలనను వెంటనే నిలిపివేయాలని కోరారు.

# జిల్లాలో శాంతి భద్రతలను ఎస్పీ కాపాడండి

## మాజీ మంత్రి కాకాణి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 24)**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులపై జరుగుతున్న దాడులకు సంబంధించి, జిల్లా ఎస్పీకి మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళీధర్, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా, సామరస్యంతో ఉండేటటువంటి నెల్లూరు జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే విధంగా తెలుగుదేశం నాయకుల ప్రవర్తన ఉందన్నారు. తెలుగుదేశంపార్టీకి చెందిన వ్యక్తులు దౌర్జన్యంగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, నాయకులు, కార్యకర్తల మీద దాడులకు తెగబడుతున్నారన్నారు. ఇటువంటి సంఘటనల పట్ల వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి తెలిపారు. జిల్లాలో అమాయకుల మీద, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులను పోలీసులు బనాయిస్తున్నారని ఎస్పీ దృష్టిపెట్టాలని కోరారు. జిల్లాలో ఇటీవల జరిగినటువంటి అనేక సంఘటనలు ఉదాహరణలతో సహా ఎస్పీకి వివరించామన్నారు. తమ ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించారన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రారంభం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 24)**

## జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హఫీజ్

ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. 102 ఫిర్యాదులు స్వీకరణ, ఇచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి, క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన పరిష్కరించి, భాధితులకు సత్వర న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ తెలిపారు. బ్యాంక్, ఇతర ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షలు కాజేసే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. చీటీల పేరుతో మోసం, ఆన్ లైన్ మోసాలు, బ్యాంక్ లోన్‌లు ఇప్పిస్తామని చెప్పేవారితో అప్రమత్తంగా ఉండాలన్నారు. తీవ్రమైన నేరాలైన హత్య, హత్యాయత్నం, మిస్సింగ్, అనుమానాస్పద మరణాలు వంటి తీవ్రమైన కేసులలో దర్యాప్తు పూర్తి చేసి ముద్దాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు వంటి కేసులలో అలసత్వం లేకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. చిన్నపిల్లలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సమస్యలపై తక్షణం స్పందించండన్నారు. తగిన చర్యల ద్వారా వారికి ఉపశమనం కలిగించండన్నారు. మహిళా వేధింపులు, కుటుంబ తగాదాలు వంటి సున్నిత అంశాల్లో కౌన్సెలింగ్ నిర్వహించి కాపురాలు చక్కబడేలా చర్యలు తీసుకోండన్నారు. అనధికార చీటీలు, ఉద్యోగాల పేరుతో మోసం, సైబర్ నేరాలు, మిస్సింగ్, కుటుంబ కలహాలు, నమోదైన కేసులలో పురోగతి, తల్లిదండ్రులు వేధింపులు, భర్త, అత్తారింటి వేధింపులు, భూ, ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు తదితర సమస్యల ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ యస్.పి. (క్రైమ్స్), సీఎస్ఎస్, ఉమెన్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ, ఎస్బీ, సీఐ, ఆర్ఐ, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.





# తహసీల్దార్ ఆఫీసుకు సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ఫోటో బహూకరణ



**(షణ్ముఖ వెలుగు, బోగోలు, జూన్ 24)**

మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఫోటో, కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణరెడ్డి, ఫోటోలను బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు చేతులు మీదగా ఇచ్చారు.

# ముఖ్యమంత్రిని కలిసిన పల్నాడు ప్రాంత ఎమ్మెల్యేలు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 24)**

నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, జీవీ ఆంజనేయులు, చదలవాడ అరవింద్ బాబు, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్ లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సోమవారం వెలకపూడిలోని సచివాలయంలో కలిశారు. భారీ మెజారిటీలతో విజయం సాధించిన ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ సందర్భంగా వారు పలనాడు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రణాళిక బద్ధంగా పల్నాడు ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని వారికి దిశ నిర్దేశం చేశారు.

# అంగన్‌వాడీ టీచర్‌కు అంగన్‌వాడీ టీచర్లు ఆర్థిక సాయం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 24)**

గత మాసంలో కనిగిరి నుంచి మద్రాసు వెళ్తూ బస్సు యాక్సిడెంట్‌లో మన అంగనవాడి కార్యకర్త గొర్రె ముచ్చు సలోమి, వారి భర్త ఇరువురు తీవ్రంగా గాయపడి నెల్లూరు హాస్పిటల్లో చికిత్స పొంది తిరిగి స్వగృహం మరప గుంట్ల రావటం అందరికీ తెలిసిన విషయమే .అయితే వారిని ఆర్థికంగా సహాయ పడాలనే ఉద్దేశంతో తమ వంతు బాధ్యతగా సిఎస్పురం మండలం, హెచ్ఎం పాడు మండలలోని అంగన్‌వాడీ కార్యకర్తలు , ఆఫీస్ సిబ్బంది ఎవరికి తోచిన విధంగా వారు ధనంకు మండల లీడర్స్ సేకరించారు. సీఎస్‌పురం మండలం నుంచి 21000 వేలు హెచ్ఎం పాడు మండలం నుంచి 21,900 ఆఫీస్ సిబ్బంది 2100, సీఎస్‌పురం మండలం లీడర్ , సరళ 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ 50,000 వేలు రూపాయల మొత్తం ధనమును ఆఫీస్ సిబ్బంది అయిన గంధం సామ్యేల్, రసూల్ , కుమారి చాందిని స్వయంగా సలోమి ఇంటికి వెళ్లి పరామర్శించి సేకరించిన ధనమును అంగన్‌వాడీ టీచర్ల పక్షాన వారికి అందజేశారు. ఈ కార్యక్రమమునకు సహకరించిన సెక్టార్ లీడర్‌కు, అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు, ఆఫీస్ సిబ్బందికి సలోమి ధన్యవాదాలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com